క్లుప్తంగా

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్ అప్పగిస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని ఓ వెల్డింగ్ షాపులో పని చేస్తున్న బిహార్‌కు చెందిన వ్యక్తి 20 రోజుల క్రితం తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా, సీఐఈఆర్ టెక్నాలజీ ద్వారా పోలీసులు ఫోన్ ఆచూకీ తెలుసుకున్నారు. శనివారం బాధితుడికి ఎస్సై రమాకాంత్ ఫోన్ అందజేశారు. ఫోన్‌లు అపహరణకు గురైతే సీఐఈఆర్ టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు.

సమ్మె విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న కార్మికులు

తంగళ్లపల్లి: దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. మండలంలోని సారంపల్లిలో సమ్మె కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడులను తీసుకువచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టే సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, గణేశ్, అంజన్న, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ టాపర్స్‌కు సన్మానం

వేములవాడఅర్బన్: ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో బన్నాజీ అన్నారు. వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శనివారం సన్మానించారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అఖిల, విద్యార్థులు సహస్ర, రవితేజ, రుచిత, హారిక ప్రియ, రెహనా, ఉపాధ్యాయులు హరికృష్ణ, బాలరాజు, యాదగిరి, మాధవి, రాధిక, సరిత, తదితరులు ఉన్నారు.

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ హైస్కూల్‌లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ట్రస్ట్ చైర్మన్ రామరాజు, ఎంఈవో శ్రవణ్‌కుమార్, హెచ్‌ఎం బొలగం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటహనుమాన్, మోహనకృష్ణ, లక్ష్మయ్య, శోభారాణి, మధు సురేందర్‌రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, శమంతకమణి, స్వర్ణలత, క్లస్టర్ సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.


అక్రమ ప్లాట్ల హద్దురాళ్లు తొలగింపు



హద్దురాళ్లు తొలగిస్తున్న సిబ్బంది

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీ పరిధిలోని భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా హద్దురాళ్లు వేయడంపై చర్యలు తీసుకున్నామని ఈవో రమేశ్ శనివారం తెలిపారు. పోతుగల్ శివారులోని ముస్తాబాద్ రెవెన్యూ ప్రైవేటు భూమిలో కొంత మంది ప్లాట్లు వేశారని, దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు హద్దురాళ్లను తొలగించామన్నారు. నాలా కన్వర్షన్, డీటీసీపీ అనుమతులు లేకుండా ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని తెలిసిందన్నారు. పంచాయతీ సిబ్బంది అట్టి హద్దురాళ్లను ట్రాక్టర్‌లో కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు.

అడవి పందుల దాడిలో నారుమడులు ధ్వంసం



ధ్వంసమైన నారుమడి

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని పెద్దూరు శివారులో గల నారుమడులను అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందుల బారి నుంచి పంటలను రక్షించాలని అటవీశాఖ అధికారులను గ్రామస్తులు కోరారు.



ముస్తాబాద్: యోగాసనాలు వేస్తున్న అధికారులు తదితరులు



ఎల్లారెడ్డిపేట: ఆసనాలు వేస్తున్న పోలీసులు, నాయకులు



తంగళ్లపల్లి: యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

యోగోత్సవం



జిల్లాలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. 17వ బెటాలియన్ సర్దాపూర్‌లో కమాండెంట్ సురేశ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. వేములవాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నిర్వహించిన యోగా దినోత్సవంలో జడ్జి అజయ్‌కుమార్‌జాదవ్ పాల్గొన్నారు. ముస్తాబాద్ జెడ్పీ స్కూల్, పోతుగల్ పాఠశాల మైదానంలో అధికారులు, నాయకులు యోగాసనాలు వేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించిగా సీఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతువేదికలో ఆయుర్వే వైద్యాధికారి కళ్యాణి యోగాపై అవగాహన కల్పించారు. బోయినపల్లి మండలకేంద్రంలో పోలీస్, ఆయుష్ శాఖలు, బీజేపీ ఆధ్వర్యంలో వేర్వేరుగా యోగా శిబిరాలు నిర్వహించారు. అలాగే రుద్రంగి, తంగళ్లపల్లి, వీర్నపల్లి మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు.



వేములవాడఅర్బన్: యోగా చేస్తున్న జడ్జి అజయ్‌కుమార్‌జాదవ్



ఇల్లంతకుంట: హైస్కూల్లో..



వేములవాడరూరల్: ఆసనాలు వేస్తున్న సీఐ, ఎస్‌ఐ, విద్యార్థినులు



సిరిసిల్లఅర్బన్: యోగా చేస్తున్న బెటాలియన్ సిబ్బంది



రుద్రంగి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



బోయినపల్లి: యోగా శిబిరంలో ఎస్సై తదితరులు



వీర్నపల్లి: పాఠశాలలో..



కోనరావుపేట: పాఠశాలలో..

జయశంకర్ త్యాగాలను స్మరించుకోవాలి



నివాళి అర్పిస్తున్న నాయకులు



నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/వేములవాఅర్బన్/ఇల్లంతకుంట/రుద్రంగి/ముస్తాబాద్:ప్రొఫెసర్ జయశంకర్ సార్ త్యాగాలను స్మరించుకోవాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహారెడ్డి అన్నారు. సర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఎంపీటీసీ నమిలికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, నాయకులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో, శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీలో ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కార్పెంటర్ సొసైటీ అధ్యక్షుడు ఆంజనేయులుచారి తదితరులు ఉన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో అధ్యక్షుడు కూనబోయిన రఘు నివాళి అర్పించారు. రుద్రంగి మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో డైరెక్టర్ ఆకుల గంగారాం, సెస్ సిబ్బంది నివాళి అర్పించారు. ముస్తాబాద్‌లో స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతులను బాగుచేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మాజీ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా ఇచ్చిన సందర్భంగా శనివారం మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు బుగ్గ కృష్ణమూర్తి, సాహెబ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, బాలయ్య, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక గ్రామంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. రేపాక గ్రామానికి 39 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కథ మల్లేశం, దయాసాగర్, గూడ బాబు, రడం సుజాత, అనిత, యాగండ్ల కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

సిరిసిల్లటౌన్: ప్రైవేటు విద్యాసంస్థల్లో సాగుతున్న అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్‌కుమార్ కోరారు. శనివారం సిరిసిల్లలో మాట్లాడారు. కార్పొరేట్, ప్రైవేటు బడుల్లో విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో నిబంధనలు లెక్కచేయకుండా ఫీజులు, బస్‌చార్జీలు, ఇతర ఖర్చుల పేరిట వసూళ్లు చేస్తున్నారని వివరించారు. పాఠ్యపుస్తకాల విషయంలో ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మార్కెట్‌లో రూ.200 దొరికే పుస్తకాన్ని రూ.600 అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికారులు పట్టించుకోవాలని కోరారు. డీఈవో, ఎంఈవోలు ప్రతీ పాఠశాలపై సమీక్ష జరిపి, ఫీజుల వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల అధిత్య, నాయకులు బండారి చందు, సావనపెల్లి విష్ణు, సురేందర్, ఏనుగుల అరవింద్, అనిల్, జుట్టు అఖిల్, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించాలి

ముస్తాబాద్: మండల కేంద్రంలోని మానేరు ప్రాజెక్టు కెనాల్‌పై వేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని సీపీఎం కార్యదర్శి గుంటి వేణు, దళిత లిబరేషన్ ఫ్రంట్ కార్యదర్శి మార్వాడి సుదర్శన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్‌పీడీఎస్‌ఎల్ ద్వారా మానేరు ప్రాజెక్ట్ కెనాల్స్‌పై విద్యుత్ స్తంభాలను వేయడంలో నిబంధనలు పాటించడం లేదన్నారు. భవిష్యత్‌లో స్తంభాలతో రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని, కెనాల్‌పై రహదారి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

బోయినపల్లి: సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు, యువకులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వరదవెల్లిలో శనివారం కమ్యూనిటీ పోలీసింగ్ మీటింగ్ నిర్వహించారు.

ఆరోపణలు సరికాదు

సిరిసిల్ల అర్బన్: గజ్జెల కాంతంపై బీఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. గజ్జెల కాంతం ఉద్యమ నాయకుడని, ఆయన కేటీఆర్‌ను విమర్శిస్తే దళితులు తప్ప, కేటీఆర్‌కు చెందిన సామాజికవర్గం వారు ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు ఇచ్చిన ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు. కంసాల మల్లేశం, గొట్టె లింబాద్రి, వీరవేని మల్లేశ్‌యాదవ్, వంకాయల భూమయ్య, ఎడ్ల తిరుపతి, లక్ష్మీపతి, సావనపల్లి బాబు పాల్గొన్నారు.

తాత్కాలిక రహదారి ఏర్పాటు

వీర్నపల్లి: పది నెలలుగా బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో మండలంలోని అడవిపదిర గ్రామస్తులు రతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎస్సై ఎల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా మట్టి రహదారి ఏర్పాటు చేశారు. బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఆర్‌ఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై నోరు పారేసుకోవద్దు



మాట్లాడుతున్న స్వరూపరెడ్డి

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తక్కువని.. ఆపార్టీ నేతలు పొందిన అక్రమ కమీషన్లు ఎక్కువని ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి ఆరోపించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచాక సిరిసిల్లలో వారంలో రెండ్రోజులు ఉంటానని ఎమ్మెల్యే కేటీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆయనే సిరిసిల్ల ప్రజలను మోసం చేసి గెలిచారని దుయ్యబట్టారు. గత బీఆర్‌ఎస్ కౌన్సిల్ హయాంలో తెచ్చిన నిధులెన్నీ, చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ నేతలకు సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ప్రజలందరికీ తెలుసన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, మడుపు శ్రీదేవి, సామల రోజా, కోడం అరుణ, కోడం సుధ, సాగర్ల లత, ఎల్లె లక్ష్మీనారాయణ, కోడం అమర్, దుబాల వెంకటేశం, భీమవరం శ్రీనివాస్, ఆడెపు జగన్, నక్క నరసయ్య, కాజా మొయినుద్దీన్, వీరవేణి మల్లేశ్‌యాదవ్, నేరెళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



గేదె కళేబరం వద్ద రైతు

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కుడుకుల లింగయ్య తన గేదెను మేత కోసం తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్లు తగిలి షాక్‌తో మృతిచెందింది. గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నాడు. అధికారులు స్పందించి బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహణ పనుల కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈఈ పృథ్వీధర్‌గౌడ్ శనివారం తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అంతరాయానికి వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఎల్లారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలి

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద అనిల్‌కుమార్ అన్నారు. సీపీఐ నాల్గవ జిల్లా మహాసభలో నూతన జిల్లా కమిటీ కార్యవర్గంలో సభ్యుడిగా ఎన్నికైన అనంతరం శనివారం మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాడుతానని పేర్కొన్నారు.



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల ప్రభుత్వ సముదాయాల ఆవరణలో చెత్త పేరుకుపోయింది. చెత్తను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రచారం చేస్తున్న అధికారులు నిత్యం వారు సంచరించే కార్యాలయాల సముదాయంలో పేరుకుపోయిన చెత్త గురించి పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా చెత్తను తొలగించాలని కార్యాలయాలకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సుజాత, తహసీల్దార్, ఎల్లారెడ్డిపేట, సెల్ నంబర్: 73374 34446

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ 35వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి చిత్రపటంతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు శివశాస్త్రి ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారి భజనలను భక్తులు ఆలపించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, దుంపెన రమేశ్, బొమ్మడి రాజలింగం, భారతం ప్రకాశ్, లక్ష్మయ్య, రాజుకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ ఏరే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని హెచ్‌ఎం గనాధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాచర్లగుండారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతిలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు శనివారం అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో ఇప్పటి వరకు 22 మంది విద్యార్థులు కొత్తగా పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య శంకర్‌నాయక్, ఏఏపీసీ చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి, ఇంటర్ బైపీసీ, సీఈసీ కోర్సుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం సంప్రదించాలని ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హత గల విద్యార్థులు ఈనెల 23న మోడల్ స్కూల్‌లో సంప్రదించాలన్నారు.

యూనిఫామ్స్ అందజేత

కోనరావుపేట: మండలంలోని కనగర్తి పాఠశాల విద్యార్థులకు శనివారం విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి యూనిఫామ్స్, నోట్ బుక్కులు అందజేశారు. హెచ్‌ఎం నర్సయ్య, రావులపెల్లి గంగారెడ్డి, మోతె రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.